RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :213 సోమవారం 20 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

## రెండు బిల్లులపై సీఎం తప్పుడు ప్రచారం



హైదరాబాద్: మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేసి అడ్డుకున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. “తెలంగాణ మహిళలతో పాటు దేశంలోని 70 కోట్ల మహిళలు ఇండియా కూటమి చేసిన అవమానాన్ని మర్చిపోరు. మాజీ సీఎం కేసీఆర్ తరహాలోనే రేవంత్ దొంగ హామీలు, పచ్చి అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలనను కొనసాగిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లు ఆమోదం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎన్డీయే ప్రభుత్వం బిల్లు ప్రవేశపెడితే ఇండియా కూటమి నేతలు బిల్లును అడ్డుకుని.. దక్షిణాదికి ఉన్న అవకాశాలను గండికొట్టి, తీరని నష్టం చేశారు. కుటిల రాజకీయాలతో మహిళల కలలను కల్లలు చేశారు. మహిళలంతా ఏకమై రేవంత్‌రెడ్డి సర్కారును గద్దె దించడం తథ్యం. కాంగ్రెస్ చేసిన మోసాలను తెలంగాణలో ప్రతి గ్రామానికి తీసుకెళ్లేందుకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకత్వం సిద్ధమవుతుంది” అని బండి సంజయ్ పేర్కొన్నారు.



### కోదండరాం, అజారుద్దీన్ పేర్లను

# ఆమోదించండి!

**ఎమ్మెల్సీ స్థానాలపై గవర్నర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి**

**ఈ నెలాఖరుతో మంత్రి అజారుద్దీన్ ఆర్నెల్ల గడువు పూర్తి**

హైదరాబాద్: పెండింగ్‌లో ఉన్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలిసింది. దీనిపై గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు ప్రభుత్వ, రాజకీయవర్గాలు చెబుతున్నాయి. అయితే ఆయన నిర్ణయం వెలువడే వరకూ ఉత్కంఠ కొనసాగనుంది. గత ఏడాది అక్టోబరు 31న మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 30వ తేదీతో ఆరునెలల గడువు ముగియనుంది. ఆయన మంత్రిగా కొనసాగాలంటే.. ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఆరునెలలలోపు శాసనసభ లేదా శాసనమండలిలో సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే సీఎం లోక్‌భవన్‌లో గవర్నర్‌తో ప్రత్యేకంగా సమావేశమైనట్లు తెలుస్తోంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను రాష్ట్ర మంత్రివర్గం ఇదివరకే ఆమోదించి పంపగా.. దస్త్రం లోక్‌భవన్‌లో పెండింగ్‌లో ఉంది. ఇదే విషయంపై శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి గవర్నర్‌ను కలిసి వివరించినట్లు సమాచారం. ఆదివారం ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి గవర్నర్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే గవర్నర్ వెంటనే తన ఆమోదం తెలుపుతారా? అదనపు సమాచారం కావాలని ప్రభుత్వాన్ని కోరతారా? లేదంటే ఈ నెల 22న ఇదే అంశంపై సుప్రీంకోర్టులో విచారణ ఉండడంతో.. కోర్టు తీర్పు వచ్చే వరకూ వేచి చూస్తారా? అన్నది తేలాల్సి ఉంది. ఒకవేళ గవర్నర్ ఆమోదించకపోతే ఏం జరుగుతుందనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. గడువు తేదీ ముగిశాక రాజీనామా చేయించి.. మళ్లీ ప్రమాణ స్వీకారం చేయిస్తారా? ఇది రాజ్యాంగపరంగా ఎంత వరకు సాధ్యపడుతుంది? అనే కోణంలోనూ చర్చ కొనసాగుతోంది.

> ఈ భేటీలో కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌కు పరిచయం చేశారు. జూన్ 12న గవర్నర్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో చేపట్టనున్న విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం విషయమై చర్చించారు.

# ఆంధ్రాకు నీళ్లివ్వాలనే

# రాష్ట్ర ప్రాజెక్టుల విస్మరణ

> “ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు నదీ జలాలను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే.. అక్కడికి నీళ్లు వెళ్లాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్‌రెడ్డి సమ్మక్క సాగర్‌కు అనుమతులు తీసుకురావడం లేదు. మేడిగడ్డ, సీతారామ ప్రాజెక్టులను పక్కనబెట్టారు”అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి నీళ్లను ఏపీకి మళ్లించే కుట్రలో భాగంగానే ఇటీవల కేంద్రమంత్రి ఇంటికి అల్పాహారానికి వెళ్లారని, తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్రాకు కొమ్ముకాస్తున్నారన్నారు. నిజాయతీ ఉంటే పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో ఆదివారం రాత్రి నిర్వహించిన భారాస ఆత్మీయ సమ్మేళనంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లాలోనే మక్కలు, వడ్లు కొనే దిక్కు లేదని, జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఏం లాభమని ప్రశ్నించారు.




**ఆ కుట్రలో భాగంగానే కేంద్రమంత్రి ఇంటికి సీఎం**

**మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణ**

**ఖమ్మంలో రైతులను పట్టించుకోని ముగ్గురు మంత్రులంటూ విమర్శ**

ఖమ్మం: ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా రాజీనామా చేస్తారుణమాఫీ మొత్తం చేశామని అసెంబ్లీలో మంత్రి తుమ్మల చెప్పారని, ఆయన నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో ఏ ఊరికైనా వస్తానని.. లేకుంటే సిద్దిపేటకు రావాలని, ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. లేని పక్షంలో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు కమీషన్లపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. ముగ్గురు మంత్రులు ఒకే వేదికపై కూర్చొని అభివృద్ధి, రైతు సమస్యలపై చర్చించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కువగా మొక్కజొన్న సాగయ్యే ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే మక్కలు కొనడం లేదన్నారు. ఓ మంత్రి అనుచరులు భద్రాచలంలో గిరిజనుల నోళ్లుకొట్టి ఇసుక మాఫియా చేస్తూ రూ.వంద కోట్ల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని, ఇక్కడ దోచుకొని దిల్లీలో కప్పం కడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎసైన్డ్ భూములు, 50 వేల ఎకరాల ఎస్సీ, ఎస్టీల భూములను కబ్జా పెట్టారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ముదిరాజ్, వైశ్య, యాదవ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో కరోనా కాలంలోనూ రైతుబంధు ఇచ్చారని, కాంగ్రెస్ వచ్చినప్పటి నుంచి రూ.20 వేల కోట్లు ఎగ్గొట్టారని ఆరోపించారు. వెలుగుమట్లలో 800 పేదల ఇళ్లు కూల్చి 300 మందికి పట్టాలిచ్చారని, వారిలో సగం మంది కాంగ్రెస్ కార్యకర్తలే ఉన్నారన్నారు. కేసీఆర్ జర్నలిస్టులకు రూ.100 కోట్లతో సంక్షేమ నిధి కేటాయించి..ప్రెస్ అకాడమీ భవనం కడితే, కాంగ్రెస్ కనీసం అక్రిడిటేషన్ కార్డు ఇవ్వడంలేదన్నారు. అంతకు ముందు మాజీ మంత్రి అజయ్‌కుమార్ 60వ జన్మదినం సందర్భంగా కేక్ కోశారు. సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, భారాస జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





# తృణమూల్.. మహిళా ద్రోహి

> అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో మన కుమార్తెల పాత్రను పెంచాలని, వారు మరింతగా రాజకీయాల్లోకి రావాలని కోరుకున్నాం. కానీ పార్లమెంటులో ఏం జరిగిందో చూశారు. పశ్చిమ బెంగాల్ మహిళలకు తృణమూల్ ద్రోహం చేసింది’

ఝార్‌గ్రామ్ (పశ్చిమ బెంగాల్): పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల చట్టానికి అనుబంధంగా చేపట్టిన సవరణలను కాంగ్రెస్‌తో కలిసి అడ్డుకొని మహిళలకు తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర ద్రోహం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ఈ చర్యకు పాల్పడిన ఆ పార్టీని శాసనసభ ఎన్నికల్లో బెంగాల్ ప్రజలు శిక్షిస్తారని స్పష్టం చేశారు. ఆదివారం ఝార్‌గ్రామ్, మేదినీపుర్, పురులియా, బాంకురాల్లో జరిగిన ఎన్నికల ర్యాలీల్లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అని వ్యాఖ్యానించారు. బెంగాల్ స్థానిక ప్రజల కంటే చొరబాటుదారులపైనే పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీకి ప్రేమ ఎక్కువని ఆరోపించారు. చొరబాటుదారుల కోసమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని తృణమూల్ భావిస్తోందని విమర్శించారు. ఈ ఎన్నికలు కేవలం ప్రభుత్వ మార్పు కోసమే కాదని, బెంగాల్ ఘన వారసత్వం, అస్తిత్వ రక్షణ కోసం జరుగుతున్నాయని పేర్కొన్నారు.



### ఇరాన్‌కే రోజుకు

# రూ.4,600 కోట్ల నష్టం

వాషింగ్టన్: హర్మూజ్ జలసంధిలో పలు నౌకలపై ఇరాన్ దాడులు చేసిందని.. ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. హర్మూజ్ మూసివేతతో ఇరాన్ రోజుకు సుమారు రూ.4,600 కోట్లు (500 మిలియన్ డాలర్లు) నష్టపోతోందన్నారు. అమెరికాకు ఏ నష్టమూ లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో చర్చల కోసం తమ ప్రతినిధులు సోమవారం పాకిస్థాన్‌కు చేరుకోనున్నట్లు తెలిపారు.‘మేం న్యాయమైన, సహేతుకమైన ఒప్పందాన్ని ఇరాన్ ముందుంచాం. ఆ దేశం దానిని అంగీకరిస్తుందని ఆశిస్తున్నా. లేనిపక్షంలో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, వంతెనలను నాశనం చేస్తాం. ఇక మీదట అంత మంచివాడిలా ఉండను. ఇరాన్ యంత్రాంగానికి ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైంది” అని ట్రంప్ హెచ్చరించారు.

# 9 రాష్ట్రాలు.. 850 కేసులు.. రూ.150 కోట్లు!

**భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్ గుట్టురట్టు**

**ముఠాలకు వివిధ బ్యాంకుల సిబ్బంది తోడ్పాటు**

**పోలీసుల ‘ఆపరేషన్ ఆక్టోపస్ 2.0’.. 52 మంది అరెస్టు**

నారాయణగూడ: సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బ్యాంకు సిబ్బందే ఆ నేరగాళ్లకు సహకరించారు. చివరికి పోలీసులకు చిక్కారు. ఈ మేరకు భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ పోలీసులు ఛేదించారు. ‘ఆపరేషన్ ఆక్టోపస్-2.0’ పేరుతో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఈ నెలలో దాడులు నిర్వహించినట్లు నగర పోలీస్ కమిషనర్ సజ్జనర్ వెల్లడించారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పెట్టుబడులు, ఆన్‌లైన్ ట్రేడింగ్, డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి మోసాలకు పాల్పడుతున్న ముఠాలకు కొందరు బ్యాంకు అధికారులు, ఇతర ఉద్యోగులే సహకారం అందించారు. అక్రమంగా బ్యాంకు ఖాతాలు (మ్యూల్ ఖాతాలు) తెరిచి సహకరించారు. నిందితుల్లో వివిధ బ్యాంకులకు చెందిన 32 మంది సిబ్బంది, 15 మంది మ్యూల్ ఖాతాదారులు, ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు. మొత్తం 52 మందిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ వి.అరవింద్‌బాబు, ఏసీపీ ఆర్.జి.శివమారుతి నేతృత్వంలో 16 ప్రత్యేక బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. 7 రోజులపాటు 9 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. బాధితుల సొమ్మును దారి మళ్లించడానికి నేరగాళ్లు 350 బ్యాంకు ఖాతాలను వినియోగించారు. దేశవ్యాప్తంగా నమోదైన సుమారు 850 కేసులతో ఈ ఖాతాలకు సంబంధం ఉంది. వీటిద్వారా సుమారు రూ.150 కోట్ల మేర మోసాలు జరిగినట్లు తెలిసింది.



# గంగమ్మ గుడి నిర్మాణానికి రూ.20 వేలు విరాళం

**రామసముద్రం,ఏప్రిల్ 19, మన సాక్షి:**



మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండలం పిట్టవాండ్లపల్లి సమీపంలో కొత్త చెరువు వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన బోయకొండ గంగమ్మ ఆలయ నిర్మాణానికి మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ 20 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణ ప్రదాతలు బి.నాగరాజు, గంగులమ్మ దంపతుల ఆహ్వానం మేరకు ఆదివారం మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ నిర్మాణంలో ఉన్న బోయకొండ గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు తలపెట్టిన గంగమ్మ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.20 వేల రూపాయలు రెడ్డీ సాహెబ్ వారికి అందజేశారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డీ సాహెబ్ తోపాటు నిమ్మనపల్లె మండల మాజీ అధ్యక్షులు, జిల్లా మైనారిటీ కార్యదర్శి ముబారక్ ఖాన్, నిమ్మనపల్లె బిసి సెల్ మాజీ అధ్యక్షులు ఆర్ నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి, సుబ్బన్న, వెంకటప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి నాగులు నాయక్ ఆర్థిక చేయూత

**వెల్దండ,ఏప్రిల్ 19,మన సాక్షి:**



మండలంలోని సిలోని బండ తండ గ్రామానికి చెందిన రత్లావత్ చంప్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ.. ఇటీవల మరణించారు. ఈ విషయాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లచ్చిరాం నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే యువ నాయకులు మల్లేష్ నాయక్ హేమ్లా నాయక్ రఘు నాయక్ రాములు నాయక్ సురేష్ నాయక్ కలిసి వారి కుటుంబానికి పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగండి

**అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం**

**మదనపల్లి, ఏప్రిల్ 19, మన సాక్షి:**



ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉత్తమ భవిష్యత్తు కోసం ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నమయ్య జిల్లా డిఈఓ సుబ్రమణ్యం కోరారు. ఆదివారం రాత్రి అంగళ్లు మార్గంలోని విశ్వం సిబీఎస్ సీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు విశ్వం విద్యా సంస్థల అధినేత ఎం ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పడేది పాఠశాలలోనేనన్నారు. చదువు సంధ్యలలో రాణించి సమాజానికి గర్వకారణంగా నిలవాలన్నారు. పాఠశాల అంటే కేవలం చదువులే కాదన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చదవులో ఒక భాగంగా గుర్తించాలన్నారు. దేశ సాంప్రదాయ విలువలు సంస్కృతులను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు కళ్ల ముందు గొప్పగా ఆవిష్కరించారన్నారు. లక్ష్యం ఉన్నతంగా ఉంటే సివిల్స్, గ్రూప్స్ పరీక్షలలో కూడా రాణించవచ్చన్నారు. విశ్వం విద్యా సంస్థల అదినేత ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎం. బయ్యారెడ్డి, ఎంఈఓ ద్వారకనాథ్. ప్రిన్సిపాల్ రోజ్ లిన్ ప్రియ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ చాటిన విజేతలకు డీఈఓ బహుమతులను అందజేశారు

# స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 21న బహిరంగ వేలం

**రామసముద్రం,ఏప్రిల్ 19,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లోని శ్రీనివాసపురం రోడ్డులోని స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీకి చెందిన 2026-27ఆర్థిక సంవత్సరానికి వేలం పాట ఈ నెల 21 న ఎంపిడిఓ 1అన్నపూర్ణ అధ్యక్షతన పంచాయతీ సెక్రటరీ మునిస్వామి నాయక్ ఆధ్వర్యంలో ఉదయం 11గంటలకు వారపు సంత, బస్టాండ్ గేటు, దినసరి మార్కెట్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్ తెలిపారు. వేలం పాట దక్కించుకున్న పాటధారుడు వెంటనే మిగతా మొత్తం చెల్లించాలి, పంచాయతీకి బాకీలు లేని వారికే అవకాశం ఉంటుందని పంచాయతీ సెక్రటరీ మునిస్వామి నాయక్ తెలిపారు.

# తడ్కల్ శిథిలావస్థలో చారిత్రక బురుజులు

**- మరమ్మతులు చేపట్టాలంటున్న గ్రామస్తులు**

**కంగ్టి, ఏప్రిల్ 19, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ ఉన్న చారిత్రక బురుజులు శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. ఒకప్పుడు గ్రామ రక్షణకు నిర్మించిన ఈ నాణ్యమైన కట్టడాలు నేటికీ నిలకడగా ఉన్నప్పటికీ, సరైన సంరక్షణ లేక పిచ్చిమొక్కలు, కప్పబడి చెట్లతో క్రమంగా ధ్వంసమవుతున్నాయి. గ్రామ చరిత్రకు ప్రతీకలైన ఈ బురుజులు స్థానిక వారసత్వ సంపదగా నిలిచాయి. కానీ కాలక్రమేణా మరమ్మతులు లేకపోవడంతో గోడలు పగుళ్లు పడి, నిర్మాణాలు బలహీనపడుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాలని ప్రజలు, చరిత్ర అభిమానులు కోరుతున్నారు. ఈ బురుజులు 12వ శతాబ్దంలో నిర్మించారు.ఈ చారిత్రక కట్టడాలను పునరుద్ధరించి అభివృద్ధి చేస్తే గ్రామీణ పర్యాటకానికి దోహదం అవుతుందని. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టి, ఈ వారసత్వ సంపదను సంరక్షించి భావితరాలకు అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా వై.నరోత్తమ్ జన్మదిన వేడుకలు

**జహీరాబాద్, ఏప్రిల్ 19,మన సాక్షి:**



తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. నరోత్తమ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం నరోత్తమ్ కార్యాలయం లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నరోత్తమ్ చేత కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు షికారి గోపాల్, చంగల్ జైపాల్, అశోక్ రెడ్డి, ప్రేమ్ వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కోరమంగళ వెంకటాపుర మారెమ్మ జాతర కరగా మహోత్సవం

**రామసముద్రం,ఏప్రిల్ 19,మన సాక్షి:**



కర్ణాటక రాష్ట్రం కోరమంగళ వెంకటాపుర మారేమ్మ జాతర కరగా మహోత్సవ శెనివారం, ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోరమంగళ గ్రామం లో వందల ఏళ్ల నాటి చరిత్ర గల కోరమంగళ మరెమ్మ జాతర కరగా సందర్భంగా ఆదివారం అత్యంత వైభవం గా కరగా మరియు పుష్ప పల్లకీలపై దేవ దేవతలు పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కరగా మహోత్సవాన్ని ఈ గ్రామపెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పుష్ప పల్లకీ లను పలు రకాల పుష్పాలతో అలంకరణ చేశారు.గ్రామానికి కరగా రావడంతో మహిళలు ఇంటి ఆవరణలో పసుపు నీళు చల్లి పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి స్వామికి పళు ళ్ళ, ఫలహారాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.పురావీధుల్లో గ్రామ దేవ దేవతలకు మహిళలు హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలు తిలకించడానికి ఏపీ, తమిళనాడు నుండి భక్తులు తరలివచ్చారు.ఈ ఉత్సవాలకు రామసముద్రం మండలం నుంచి విచ్చేసిన వారికి కోరమంగళ ఆకాష్, రాణి దంపతులు విందు ఏర్పాటు చేశారు.

# మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్

నిడదవోలు:మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, క ందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని ఆన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయి హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఈ నాటిది కాదని చెప్పుకొచ్చారు. మహిళలకు ఎప్పుడు న్యాయం చేయని పార్టీ, ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. మహిళలకు రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

# శేశిలేటి వాగు బ్రిడ్జి పై ఘోర రోడ్డు ప్రమాదం

**గుర్రంపోడు, ఏప్రిల్ 20, మన సాక్షి,**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని శేశిలేటి వాగుబ్రిడ్జి పై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు.మృతుడు గుర్రంపోడు మండల పరిధిలోని తెరటి గూడెం గ్రామానికి చెందిన చిరబోయిన శ్రీకాంత్ (23)గా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళ హక్కుల పరిరక్షణకై బిజెపి నిరసన

**గరిడేపల్లి,ఏప్రిల్ 19,మన సాక్షి:**



గరిడేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పిలుపుమేరకు దేశ మహిళల గౌరవం హక్కుల పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో బిజెపి గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడ పు వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్సభలో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఉండికూటమి వ్యతిరేకత ఓటు వేసిన నేపథ్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు గౌడ్, పగిడి రాధాకృష్ణ, రావుల ఆంజనేయులు,బుడిగ వెంకన్న, కుక్కదాపు లక్ష్మయ్య నర్సింగ్ వినయ్ కుమార్,మండల సత్యం మోదాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి..!

- మరొకరికి తీవ్ర గాయాలు

**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 19, మన సాక్షి:**



సూర్యాపేట మండల పరిధిలోని కాసరాబాద్ రోడ్డులో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వడ్ల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ స్కూటీని ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కాసరాబాద్ గ్రామానికి చెందిన కొల్లు సందీప్ (28) ఈ ప్రమాదంలో మృతి చెందాడు. సందీప్ వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్‌గా పని చేస్తూ, పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుడు సందీప్‌కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. అతని మృతి కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచింది.

## మేథాశక్తికి చెస్ దోహదపడుతుంది..!

**సూర్యాపేట,ఏప్రిల్ 19, మన సాక్షి:**



విద్యార్థుల మేథాశక్తికి, మానసిక ఉల్లాసానికి చెస్ క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్, సతీష్ కుమార్‌లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 7,11,19 బాల,బాలికలకు చెస్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా కృషి చేయాలని కోరారు. చెస్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డ్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కోశాధికారి నవిల వెంకట మురళి, జిల్లా సంయుక్త కార్యదర్శి గడ్డం లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్, చీఫ్ ఆర్బిటర్ కరుణాకర్ రెడ్డి, నరసింహారావు, నవిల రజిని కుమార్, ఖాసీం, కుక్కడపు భిక్షం గౌడ్,ముత్యాల అనీల్, కళ్యాణ్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పునర్విభజన రాజకీయాలతో కేంద్రం చెలగాటం

**గరిడేపల్లి,ఏప్రిల్ 19,మన సాక్షి:**



గరిడేపల్లి రంగాపురం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం మండల కమిటీ సభ్యులు బోయిళ్ళ అర్జున్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్నిదేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకోబు మాట్లాడుతూ.. పునర్విభజన రాజకీయాలతో కేంద్రం చెలగాడుతు న్నాడు తుందని యాకూబ్ అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని మహిళా బిల్లు ప్రవేశ పెట్టడం అప్రజాస్వామ్యకమని యాకూబ్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ,ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12000 వేలు ఇస్తానని హామీ ఇచ్చి, రెండున్నర సంవత్సరాలైనా ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. సంవత్సరానికి ఐదు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారని చెప్పి,, నిరుద్యోగ భృతి ఇస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చి. హామీలను తుంగలో తొక్కారన్నారు. మొన్న ముఖ్యమంత్రి కేరళ ప్రభుత్వాన్ని విమర్శించటం హేయమైనా చర్య అని అన్నారు. కేరళ రాష్ట్రంలో లీటర్ డీజిల్ పై కేరళ రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు ప్రభుత్వ భరిస్తుంది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో ఒకటి ఆలోచించాలి. ఇలాంటి చౌకబారు ప్రకటనలు మానుకోకపోతే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఓటమి చవి చూడవలసి వస్తుందని, యాకూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిల్లా అర్జున్, నవీన్, మీసాల వెంకటి, వానరాశి అనిల్,రమణ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు విరాళాలు

**వెల్దండ,ఏప్రిల్ 19,మన సాక్షి:**



వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టాపన కొరకు తన వంతు సహాయంగా.. కొమ్ము శ్రీనివాస్ తన వ్యక్తిగతంగా రూ. 2000 వేల రూపాయల నగదును ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు పడాల వెంకటేష్ కు అందజేశారు. అదే విధంగా కొమ్ము శారద భర్త ఆంజనేయులు (మెకానిక్) రూ.3016,పకాడి సుగ్యానమ్మ రూ.2016 రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. అనంతరం ధాతలకు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొమ్ము గండయ్య అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు పకాడి రామస్వామి, పకాడి అంజయ్య, పకాడి రామాంజనేయులు, పకాడి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష

**వెల్దండ,ఏప్రిల్ 19,మన సాక్షి:**



నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో ఆదివారం ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ప్రారంభమైంది. ఈ పరీక్షా కేంద్రానికి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఉదయం 8 గంటలకే ప్రవేశ పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. విద్యార్థుల హాల్ టికెట్లు ఆధార్ కార్డులు ప్రిన్సిపాల్ శ్రీధర్ పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించారు. పరీక్షా కేంద్రానికి విద్యార్థులతో పాటు చేరుకున్న తల్లిదండ్రులకు పాఠశాల ఆవరణలో త్రాగునీరు, చలువ పందిళ్ళు తదితర ఏర్పాట్లు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ఏ.ఐ.కే.ఎం.ఎస్ 11వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**శాలిగౌరారం,ఏప్రిల్ 19,మన సాక్షి:**



ఈ నెల 22న శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామంలో జరిగే అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) నల్లగొండ జిల్లా 11వ మహాసభల కరపత్రంను ఊట్కూర్ గ్రామంలో ఏ.ఐ.కే. ఎం.ఎస్ జిల్లా నాయకులు వేముల శంకర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో రైతు కూలీల సమస్యల పరిష్కారంకై ఏ.ఐ.కే.ఎం.ఎస్ నిరంతరం పోరాటాలను నిర్వహిస్తూందని అన్నారు. దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు చేస్తుందని, రైతు -కూలీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి కార్పొరేట్ అనుకూలంగా చట్టాలను చేస్తుందని అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి డెబ్బై ఏండ్లు గడుస్తున్నా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని అన్నారు. కూలీల శ్రమకు తగిన వేతనం నేటికీ అందడం లేదని దుయ్యాబట్టారు. రైతు పండించిన పంటకు రైతే గిట్టుబాటు ధర నిర్ణయించే రోజుకోసం ఏ.ఐ.కే.ఎం.ఎస్ పోరాడుతున్నదని అన్నారు. అందులో భాగంగా ఈనెల 22న శాలి గౌరారం మండలం ఇటుకల పహాడ్ గ్రామంలో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలనీ, ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి రైతు కూలీ ప్రతినిధులు హాజరువుతారని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ ఐ కె యం ఎస్ నాయకులు వేముల సోమయ్య, సైదుల లింగయ్య, వేముల అంజయ్య, రావుల సైదులు, యానాల యాదగిరి రెడ్డి, భూపతి శీను, రావుల సైదులు, వేముల అంజయ్య, అక్కెనపల్లి శంకరయ్య పాల్గొన్నారు.

## హరేకృష్ణ మంత్ర ఉచ్చారణతో మారుమోగిన సంకీర్తన

**జహీరాబాద్, ఏప్రిల్ 19,మన సాక్షి:**



జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగిన 203వ నగర సంకీర్తన హరేకృష్ణ మహామంత్ర ఉచ్చరణతో మారుమోగింది. జహీరాబాద్ పట్టణంలోని అదర్శ్ నగర్ కాలనీ లోని పార్క్ లో ఏర్పాటు చేసిన నగర సంకీర్తన అక్షయ తృతీయ సందర్భంగా భక్తులు 16 మాలలు జపం చేశారు. 'హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే ' అనే షోడషోప మంత్రాన్ని 1728 సార్లు జపించారు. ఇస్కాన్ గోల్డెన్ టెంపుల్ ప్రతినిధి శ్రీ గోకులేష్ దాస ప్రభుజీ నేత్రుత్వంలో ఈ మహాజప యజ్ఞ కార్యక్రమం సాగింది. అక్షయ తృతీయ రోజున మహామంత్రాన్ని జపించడం ద్వారా పదివేల రెట్ల శక్తిని పొందుతారని, విశేష పర్వదినాలలో ఈ మంత్ర శక్తి అద్వితీయమని పేర్కొన్నారు. శ్రీల ప్రభుపాద భక్తి వేదాంత స్వామి ఆశీర్వచనలతో అందరూ సుభిక్షంగా ఉండాలనే తలంపుతో రెండున్నర గంటల పాటు ఈ యజ్ఞ క్రతువును చేపట్టినట్లు తెలియజేసారు. ప్రతి వారం వచ్చే భక్తులతో పాటు కాలనీలోని చాలామంది భక్తులు ఈ కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం భక్త బృందం ఆలపించిన కీర్తనలకు నృత్యాలు చేస్తూ తన్మయత్వంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా రతన్ మెడికల్స్ స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రతన్ మెడికల్స్ యజమాని రాంరతన్ సార్డా భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

**హుగ్గెల్లిలోనూ ఘనంగా 168వ పల్లె సంకీర్తన:**

ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 168వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. చిన్నారుల హరేకృష్ణ కేరింతల మధ్య గ్రామమంతా శోభాయాత్ర నిర్వహించారు. ఆంజనేయ స్వామి మందిరం నుండి ప్రారంభమైన పల్లె సంకీర్తన మల్లన్న గుడి, జిల్లా పరిషత్ స్కూల్, ఊరడమ్మ దేవాలయాల మీదుగా తిరిగి ఆంజనేయ స్వామి మందిరానికి చేరుకొంది. భక్త బృందం నర్సింహా ప్రణామంతో కార్యక్రమం ముగించారు.

## మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

- డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య


**సూర్యాపేట,ఏప్రిల్ 19,మన సాక్షి:**



కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లుకు వ్యతిరేకం కాదని దక్షిణాది రాష్ట్రాలను దెబ్బ తీసే డిలిమిటేషన్ బిల్లుకు మాత్రమే వ్యతిరేకమని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య , పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, మిత్రపక్షాలపై బురద చల్లేందుకు బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్లు వీగిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అనడాన్ని తీవ్రంగా ఖండించారు. బిజెపి ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డిలిమిటేషన్ బిల్లు డ్రామా ఆడారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికిప్పుడు తీసుకొచ్చి చేయడంలో బిజెపి ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. 2023 లోనే పెట్టిన మహిళా బిల్లు ప్రస్తుతం పాస్ కాదని తెలిసి కాంగ్రెస్ ను బధనం చేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతుందన్నారు. బిజెపి ఎన్నికలప్పుడే డ్రామా ఆడుతుందని అందులో భాగమే మహిళా బిల్లు అన్నారు. మహిళల పై ప్రేమ ఉంటే 248 పార్లమెంటు స్థానాల్లో 31 మంది మహిళలకు, 106 రాజ్యసభ స్థానాల్లో 18 మంది మహిళలకు మాత్రమే అవకాశం ఎందుకు ఇచ్చారని అన్నారు. మహిళ బిల్లు ఒక్కటే ప్రవేశపెడితే కాంగ్రెస్ మిత్రపక్షాలు తప్పకుండా మద్దతు ఇస్తుందన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. విద్యా హక్కు చట్టం తీసుకురావడంతో పాటు భూ సంస్కరణలు తెచ్చి రాజాభరణ రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, ఛివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు దారావత్ వీరన్న నాయక్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ చైర్మన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నమయ్య రాము, సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, మున్సిపల్ కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, వెక్కన్తి శేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న, చెంచల నిఖిల్, నరేందర్ నాయుడు, పెద్దమామ శ్రీరాములు, నాగు నాయక్, సాజిద్ నీడ్స్, యల్కపల్లి వెంకన్న, వెంకటయ్య, రవి నాయక్,కారింగుల రాజబాబు, వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన హిందూ సమ్మేళనం

**జహీరాబాద్, ఏప్రిల్ 19,మన సాక్షి:**



సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ హైందవ జాతిని జాగృతపరచే దిశగా ఆదివారం స్థానిక శాంతినగర్ హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ బృందం నగర సంకీర్తన చేస్తూ శోభయాత్రను ప్రారంభించింది. హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ హనుమాన్ మందిరం నుండి ప్రారంభమైన శోభాయాత్ర పార్క్, శాంతినగర్ వీధుల గుండా సాగి సభాస్థలికి చేరుకొంది. ఆరంభంలో బర్దిపూర్ ఆశ్రమం 1008 మహా మండలేశ్వర్ శ్రీ సిద్దేశ్వరానంద మహారాజ్ ఆశీర్వచనాలు అందజేశారు. మనిషి యొక్క మతి ద్వారానే మతం ఉద్భవించిందని, మనిషి ప్రవర్తన ద్వారా మత విశ్వాసాలు ప్రతిబింబిస్తాయన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూనే హిందూ జాతిని జాగృతం చేస్తున్న హరేకృష్ణ మూమెంట్ బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సర్వేశ్వరాంబికా మహారాజ్ ఆధ్వర్యంలో సమ్మేళనం కొనసాగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు నర్సింహారెడ్డి, సగ్గం అశోక్ తదితరులు నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. పిమ్మట అన్న మహాప్రసాదం వితరణ చేశారు.

## అనధికారిక కమిటీకి..అంబేద్కర్ కమిటీకి ఎటువంటి సంబంధం లేదు

**ఆమనగల్లు, ఏప్రిల్ 19,మన సాక్షి :**



ఆమనగల్లు యువజన సంఘము అధ్యక్షులు వగ్గు మహేష్ ప్రధాన కార్యదర్శి ఎనుమల్ల రమేష్ కొందరు కుట్ర పూరితంగా ఆమనగల్లు పట్టణ కేంద్ర అంబేద్కర్ యువజన సంఘాన్ని విచ్చిన్నం చేయానికి కొందరు స్థానికేతరు పనిగట్టుకొని పట్టణ కేంద్రంలోని ఓ గార్డెన్లో ఆదివారము గ్రూపులుగా విభజించి యువజన సంఘాన్ని పలచన చేసే కుట్రలో భాగంగా ప్రైవేట్ సమావేశం ఏర్పాటు చేశారు. కావున అంబేద్కర్ యువజన సంఘము కార్యవర్గానికి ఈ అనధికారిక కమిటీకి ఏ సంబంధం లేదు అని ప్రకటిస్తున్నాము విగ్రహా ఏర్పాటు కార్యక్రమం తదుపరి కార్యాచరణ మా కమిటీ మెంబెర్స్ తో మాట్లాడి ప్రకటిస్తామని తెలిపారు.

# మహిళా రిజర్వేషన్ లలో బీసిల వాటా తేల్చాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 19,మన సాక్షి:**



మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ గాని ఇండియా కూటమి గాని వ్యతిరేకం కాదని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023లోనే ఈ బిల్లు పాస్ అయిందని అయినప్పటికీ 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మహిళా రిజర్వేషన్ లు అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని,కానీ బీసీ మహిళల కు కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారని, అందుకు బిజెపి ఒప్పుకోలేదని ఆయన అన్నారు. 30 ఏళ్ల నుంచి ఈ బిల్లు పెండింగ్ లో ఉందని, అప్పట్లో శరద్ యాదవ్, లల్లు ప్రసాద్ యాదవ్ ములాయం సింగ్ యాదవులు బీసీ మహిళలకు రిజర్వేషన్ లు ఇవ్వాలని బిల్లు కు అడ్డు చెప్పారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని బిజెపి దుష్ప్రచారం చేస్తుందని ఆయన అన్నారు. బిసి మహిళకు రిజర్వేషన్ కల్పిస్తేనే తాము ఒప్పుకుంటామని 2023 లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధి తెలియజేశారని అన్నారు. ఇప్పుడు కొత్తగా బిజెపి ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టి కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్లలో బీసీల వాటా తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బయ్య మల్లికార్జున్,హమీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట,ఏప్రిల్ 19,మన సాక్షి:**



ఆర్.కె.ఎల్.కె డిగ్రీ కళాశాలలో 30 సంవత్సరాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన తెలుగు మీడియం విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా 30 సంవత్సరాల గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు కళాశాలలో గడిపిన ఆనాటి రోజులను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు వివిధ హోదాలో స్థిరపడిన విద్యార్థులు విద్యార్థినిలు కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు కారింగుల శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అజిత్, గిరి, ఉష, సుష్మ, గురునాథం, శ్రీధర్, నరసింహారావు, శంకర్, రఘు, సుధీర్, రవి, రమేష్, సునీత, శశికళ, విద్య, రజిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ..!

**- డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత**

**నల్లగొండ, ఏప్రిల్ 19, మన సాక్షి.**



మహిళా సాధికారత ఆర్థిక రాజకీయ సమానత్వానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత అన్నారు. ఆదివారం యాదవ సంఘం భవన్లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అని ఆమె నాయకత్వంలో భారతదేశం ప్రగతి పథంలో వచ్చిందన్నారు. శ్రీమతి సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా దేశంలో ఉండబడే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధికై అనేక సంస్కరణలు చేపట్టిన ధీశాలి అని కొనియాడారు. 40 సంవత్సరాల నుంచి ఉన్న బిజెపిలో ఒక్కరైనా అధ్యక్షులు మహిళలను చేశారా,జాతీయ పార్లమెంటు కమిటీలో మహిళలు ఉన్నారా నేడు 21 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిలో ఎంతమంది మహిళలు ఉన్నారని ప్రశ్నించారు .దేశ రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్ ను రాష్ట్రపతి చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు.నేడు పార్లమెంటులో కుట్రపూరితంగా మోడీ ప్రవేశపెట్టిన బిల్లు విగిపోవడానికి బిజెపి ఫాసిస్టు విధానాలు కారణమన్నారు. డీలిమిటేషన్ లో మహిళల బిల్లులను తీసుకురావడం పెద్ద కుట్రగా అభివర్ణించారు. 2023లో ఆమోదించిన మహిళా బిల్లును ఇప్పుడు ఉన్న పార్లమెంటు శాసనసభ సభ్యుల ఆధారంగా యధాతథంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిజెపి తన సామ్రాజ్యవాద కాంక్షతో చీకటి ఎజెండాను అమలు పరచడం ద్వారా దక్షిణా భారతదేశ మరియు చిన్న రాష్ట్రాలను దెబ్బతీయడానికి ఎన్నుకున్న రాజకీయ ఎత్తుగడ అని అలాంటి బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని 2023లో ఆమోదించిన బిల్లును యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మనువాదం ఆధారంగా ఏర్పడ్డ బిజెపి ఏనాటికి మహిళలను గౌరవించదని నేడు మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని మొసలి కన్నీరు కారుస్తున్న మోడీని దేశ మహిళలు నమ్మరని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్ ,రవీందర్ రెడ్డి, తోటకూరి పరుశురాములు, ముంతాజ్ అలీ ,చర్లపల్లి గౌతం పగిళ్ల రాజు ,రవితేజ, సాగర్ రెడ్డి, వేముల గోపీనాథ్ , అశోక్, ఇంధనూరి శీను, పరశురాం, చకిలం ఫణి కుమార్ ,శ్రీను నాగార్జున గౌడ్, శరత్, పరశురాం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలో దరువు జాతరకు కళాకారుల సిద్ధం



**గరిడేపల్లి,ఏప్రిల్ 19,మన సాక్షి:**

రవీంద్ర భారతి హైదరాబాద్ లో 20వ తారీకు నా జరిగే దరువు జాతర ను విజయవంతం చేయాలి: డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ సోమవారం జరిగే హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరగబోయే దరువు జాతరను విజయవంతం చేయాలనీ సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం డైరెక్టర్ అమరవరపు సతీష్ అన్నారు.తెలంగాణ ఉద్యమం నుండి మొదలు కొని నాటి నుండి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసిన ఘనత డా.దరువు ఎల్లన్న, దరువు అంజన్న ఆధ్వర్యంలో దరువు వేదికను స్థాపించి నేటికీ 25సంవత్సరాలు సందర్బంగా వీరులారా వందనం విద్యార్థి అమరులారా వందనం వీడియో పాటను కూడా విడుదల చేయడం జరుగుతుంది కావున ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ దరువు ఎల్లన్న, దరువు అంజన్న కు అందరు మద్దతు నిలవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వీరబాబు,శోభన్,సాయి,నాగమణి, కల్పనా, రాణి,స్వరూప, అనురాధ, సుజాత, భువన, అపర్ణ, గంగ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎకోరైజ్' ప్రాజెక్టును ప్రారంభించిన శ్రీ చిన జీయర్ స్వామి

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 19, మన సాక్షి :**



రాజేంద్రనగర్లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్' ప్రతిష్టాత్మక నివాస ప్రాజెక్ట్ 'ఎకోరైజ్'కు ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. పరమపూజ్యులు శ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి దివ్య సమక్షంలో,వారి మంగళాశాసనాలతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చినజీయర్? స్వామి గారు మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ మంచి ఇల్లు కోరుకుంటారు. కానీ నిజమైన ప్రశాంతత మనస్సులో నుంచే రావాలి. ఆ ప్రశాంతతను కలిగించే వాతావరణం కలిగిన ఇళ్లు నిర్మించడమే ముఖ్యం" అని పేర్కొన్నారు. నేడు పరశురామ జయంతి, రేపు అక్షయ తృతీయ ఇంతటి పుణ్యదినాల్లో ఇలాంటి శుభకార్యాన్ని ప్రారంభించడం శ్రేయస్కరమని ఆశీర్వదించారు.అనంతరం నిర్వాహకులు ప్రాజెక్టు గురించి వివరించారు. ప్రకృతి సౌందర్యం, ఆధునిక సౌకర్యాల సమ్మిళితంగా రూపుదిద్దుకుంటున్న ఈ 'ఎకోరైజ్' ప్రాజెక్ట్ ఆకర్షణీయంగా నిలుస్తోంది. సుమారు 5.24 ఎకరాల విస్తీర్ణంలో, కేవలం 516 యూనిట్లతో తక్కువ జనసాంద్రతతో ప్రణాళిక రూపొందించారు. 100 శాతం వాస్తు ప్రమాణాలతో 3, 4 బీహెచ్?కే ఫ్లాట్లు 2,250 నుంచి 4,695 చదరపు అడుగుల విస్తీర్ణంలో అందుబాటులో ఉన్నాయి. ప్రాజెక్ట్‌లో పచ్చదనానికి పెద్దపీట వేస్తూ 1.2 ఎకరాల్లో ల్యాండ్‌స్కేపింగ్, 33,000 చదరపు అడుగుల 'స్కై గార్డెన్స్' ఏర్పాటు చేస్తున్నారు. అదనంగా 57,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో +07 అంతస్తులతో గ్రాండ్ క్లబ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్‌కు సమీపంలో ఉండటంతో గచ్చిబౌలి,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, శంషాబాద్ విమానాశ్రయాలకు సులభంగా చేరుకునే సౌలభ్యం ఉంది. సమీపంలో విద్యాసంస్థలు, ఆధునిక వైద్యశాలలు, జీఎంఆర్ బిజినెస్ పార్క్ ఉండటం ఈ ప్రాజెక్ట్‌కు మరింత బలం చేకూరుస్తోంది.అందరికీ అందుబాటులో ఉండేలా, నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తక్కువ ఖర్చుతో మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరింత విస్తరణకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. దక్షిణ హైదరాబాద్‌లో నివాసాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లాంచింగ్ సందర్భంగా పరిమిత కాలం పాటు ప్రత్యేక ధరలను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాజేంద్రనగర్ కారిడార్‌లో ప్రీమియం గృహాలను సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది సువర్ణావకాశమని వారు పేర్కొన్నారు.

# ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**గరిడేపల్లి, ఏప్రిల్ 19,మన సాక్షి:**




పీఎంశ్రీ గడ్డిపల్లి మోడల్ కళాశాలలో ప్రత్యేక తరగతులు. పి.ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఇంప్రూవ్మెంట్,ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిందిగా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ "నవీన్ నికోలస్" అడిషనల్ డైరెక్టర్ "శ్రీనివాసాచారి" సూచనల మేరకు విద్యార్థులకు, ప్రత్యేకంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థుల సందేహాలను తీర్చడమే కాకుండా, వారికి మంచి మార్కులు వచ్చేలా శిక్షణ ఇస్తున్నామని, పీ.ఎం శ్రీ గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ "డాక్టర్ జె. ప్రసన్నకుమారీ" పేర్కొన్నారు. విద్యార్థినులకు హాస్టల్ వసతి కలదు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు అత్యధికమార్కులు సాధించాలని అభిలషించారు.

# వృధా అవుతున్న మూసి నీరు..!

**కేతేపల్లి,ఏప్రిల్ 19,మన సాక్షి:**



కేతేపల్లి మండల కేంద్రంలోని మూసి కెనాల్ ను సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ మూసి ఆయకట్టు ప్రాంతంలోని పొలాలు తడి తప్పి వరి కోతలు కూడా పూర్తిగా వస్తున్న సమయంలో వృధాగా మూసి ప్రాజెక్టులోని నీటిని ప్రాజెక్టు అధికారులు కాలువలకు వదులుతున్నారని అన్నారు. భవిష్యత్తులో సరిపడా వర్షాలు కురువనట్లయితే డ్యాములోకి సరిపడ నీరు రాక రైతులకు నష్టం జరిగే పరిస్థితి ఉంటదని చేశారు. డ్యామ్ లోని వాటర్ ని నిల్వ ఉంచాలని ప్రభుత్వాన్ని, అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల నాయకులు కోట లింగయ్య, కూకుట్ల శోభన్, చెరుకు సత్తయ్య, మర్రి సోమయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావుకు ఘన స్వాగతం

**చింతపల్లి,ఏప్రిల్ 19,మన సాక్షి:**



ఈ నెల 20న జగిత్యాలలో జరగబోయే బిఆర్ఎస్ భారీ సభకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి.అందులో భాగంగా ఆదివారం బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు దేవరకొండ మల్లేపల్లి కి వెళ్తుండగా చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ లో వారికి బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ జగిత్యాలలో జరగబోయే సభను విజయవంతం చేయాలని సూచించారు.వీరికి స్వాగతం పలికిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, రాష్ట్ర నాయకులు వడ్త్యా రమేష్ నాయక్, చింతపల్లి మండల ముఖ్య నాయకులు కుర్మేడ్ మాజీ ఎంపిటిసి జిల్లా నాయకులు కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, మల్లోజు జగన్ చారి , అండేకర్ అశోక్, దండేట్కర్ ప్రసాద్, బాదేపల్లి పుల్ రాజ్ గౌడ్, ఉప్పల యాదయ్య, ఎండి కాలేద్, కంకణాల రాజశేఖర్ రెడ్డి, పడకండి రాజు గౌడ్, జుర్రీ గల రామకృష్ణ, మల్లోజు గోపి,అక్రమ్ యాదవ్, వీరితో పాటు మరి కొంతమంది కొంతమంది ముఖ్య నాయకులు వారిని కలిసి స్వాగతం పలికారు.



# మాజీ సర్పంచ్ కుటుంబానికి నాయకుల పరామర్శ

**వెల్దండ,ఏప్రిల్ 19,మన సాక్షి:**

మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంతిరెడ్డి భాస్కర్ రెడ్డి మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎఐసిసి కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి, టాస్క్ సి ఓ ఓ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కరించాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 19,మన సాక్షి:**



ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి కార్మికుల సమస్యల పరిష్కరించాలని సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలను మానుకోవాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కమిటి కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేటలో నిర్వహించిన అన్ని సంఘాలను ఆహ్వానించి రౌండ్ టేబుల్ సమావేశం కోశాధికారి బైరు శ్రీ కంఠం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా అన్ని కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు గత తొమ్మిది సంవత్సరాల కింద ఉన్న వేతనాలనే తీసుకుంటున్నారని, 2021 2025 వేదన సవరణ నేటికి నోచుకోలేదని అన్నారు.విద్యుత్ బస్సుల పేరు మీద ఆర్టీసీ కన్వర్ గా అయ్యే పరిస్థితి ఏర్పడిందని, కార్మికుల ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడిందని యాజమాన్య ప్రభుత్వ విధానాలే దీనికి నిదర్శనమని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సంఘాలను చర్చలకు పిలిచి తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశానికి టీఎంయూ (టీ )రీజియన్ కార్యదర్శి ఎస్ఎస్ గౌడ్ డిపో కార్యదర్శి లచ్చయ్య,, ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి జమాల్ గౌడ్,టీఎంయూ నాయకులు భాను నాయక్, ఉపాధ్యాయ సంఘం డిటిఎఫ్ జిల్లా నాయకులు వేణు,సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు,ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కార్యదర్శి ఉప్పు లక్ష్మయ్య, ఎంప్లాయిస్ యూనియన్, టీ జె ఎం యు నాయకులు వెంకన్న , రమేష్ పాల్గొన్నారు.

# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం..!

- హిందూ సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ

**కరీంనగర్,ఏప్రిల్ 19,మన సాక్షి :**



హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో హిందూ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని,హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంపర్క్ ప్రముఖ్ ఎన్నమనేని అశోక్ రావు మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. మరొక మహిళా వక్త నీలిమా మాట్లాడుతూ పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులచే వేయబడిన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా, కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు గూడ అశోక్ రెడ్డి, మేకల ఓంప్రకాశ్, డిప్యూటి మేయర్ సునీల్ రావు, కార్పోరేటర్ లు నాంపల్లి రేణుక శ్రీనివాస్, సాగాని కొమురయ్య మరియు దక్షిణామూర్తి, నాగరాజు, గజేందర్, రవీందర్, రాజిరెడ్డి, మల్లారెడ్డి, మామిడి రమేశ్, ఆదిరెడ్డి, భగత్ నగర్ బస్తీ లోని వివిధ కాలనీల నుండి తరలివచ్చిన హిందూ బంధువులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**ఊర్కొండ, ఏప్రిల్ 20,మన సాక్షి:**

మండలంలోని ఊర్కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్య సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులు చెన్న కిష్టారెడ్డి శివన్న మనోహర్ రావు, వనజమ్మ గారికి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 40 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పూర్వ విద్యార్థులు అబ్దుల్ జబ్బార్, దత్తాచారి,ఆంజనేయులు, కృష్ణయ్య, కృష్ణా రెడ్డి, వహీద్, శ్రీనివాస్ గౌడ్, యూసుఫ్ పాషా, వెంకటేశ్వర రెడ్డి, శాయి రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ రబ్,పాషా, విష్ణుమూర్తి, భాగ్యమ్మ, సుగుణ తదితరులు ఉన్నారు.

# గరిడేపల్లి వాసికి దళిత రత్న అవార్డు ప్రధానం

**గరిడేపల్లి,ఏప్రిల్ 19,మన సాక్షి:**



హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగలకు చేసిన సేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత నాయకులకు దళితుల కోసం విశిష్ట సేవలు అందించిన వారికి దళిత రత్న అవార్డు ప్రధానం చేశారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాచవారిగూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి మిద్దె వెంకటేశ్వర్లు మాదిగ(మాజీ సర్పంచ్) ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య నాయకత్వంలో ఉద్యమంలో పాల్గొన్నారు,తాను చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా మిద్దె.వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ,ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గంట సుదర్శన్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్మిక అధ్యక్షులు చింతబాబు మాదిగ , జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ ,నేరేడుచర్ల మాజీ జడ్పీటీసీ రాపోలు నర్సయ్య గారు,హుజూర్ నగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రావూరి విజయ భాస్కర్ మాదిగ ,రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పిడమర్తి నారాయణ జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కస్తాల సైదులు మాదిగ ,టౌన్ అధ్యక్షులు రెడపంగు రాము, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తాల రవి మాదిగ,జిల్లాలోని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కార్యకర్తలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోటి రూపాయల ఇన్సూరెన్స్ చెక్ అందించిన జిల్లా ఎస్పి..!

**సూర్యాపేట,ఏప్రిల్ 19,మన సాక్షి:**



నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో అకాలంగ మరణించిన కానిస్టేబుల్ సోమాని నాయక్ కుటుంభానికి స్టేట్ బ్యాంక్ పోలీస్ సాలరీ ప్యాకేజీ ద్వారా ఒక కోటి రూపాయల సాలరీ ప్యాకేజ్ ఎస్ బి ఐ ఇన్స్యూరెన్స్ చెక్ ను జిల్లా ఎస్పి నరసింహ తన కార్యాలయం అందిం చారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోలీసు లకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం జరిగినదని, పోలీసు సిబ్బంది మరణించిన క్రమంలో ఈ పోలీస్ సాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా 1 కోటి రూపాయల ఇన్స్యూరెన్స్ అందిస్తుందన్నారు. ఈ స్కీం ద్వారా సోమాని కుటుంబ సభ్యులకు రూ. 1 కోటి చెక్కు అందజేయడం జరిగినది అని, ఈ స్కీం పోలీసు కుటుంబాలకు ఎంతగానో ఆర్థిక బాసటగా నిలుస్తుంది అని అన్నారు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని,ప్రమాదాలకు దూరంగా ఉండాలని,ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్కీం ను రూపొందించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ మంజు భార్గవి, డిసిఆర్బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆర్మడ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మాగ్దూం అలి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు బెల్లంకొండ రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు మోహన్ కుమార్,రఘురాం, వివిఆర్ మూర్తి, కుటుంబ సభ్యులు, సిబ్బంది ఉన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం..!

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**గుర్రంపోడు, ఏప్రిల్ 19,మన సాక్షి :**





తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయిందని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. గుర్రంపోడు మండలానికి చెందిన ఎన్నారై నాగులవంచ నరసింహారావు పిలుపుమేరకు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని గాలి జంగయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.సమావేశానికి వచ్చే మార్గమధ్యలో తానేదారిపల్లి వద్ద గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను హరీష్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న రైతులను కలిసి ధాన్యం కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయి, మద్దతు ధర అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్నా రైతాంగానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. రైతులకు ఇవ్వవలసిన 20 వేల కోట్ల రూపాయల రైతు బంధు నిధులను ప్రభుత్వం నిలిపివేసిందని, కేవలం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, మిగిలిన 60 శాతం మందికి అన్యాయం జరిగిందని విమర్శించారు. పంటల భీమా పథకం ఊసే లేదని ఆయన అన్నారు. 2028 ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని రైతులంతా కోరుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎం.సీ కోటిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, బొల్లం మల్లయ్య, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, కడారి అంజయ్య యాదవ్, పాశం గోపాల్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,గుర్రంపోడు మండల సర్పంచులు,కార్యకర్తలు, ఉద్యమకారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

**వెల్దండ,ఏప్రిల్ 19,మన సాక్షి:**



నిరుపేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదులోని తన నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ తో కలిసి మండల కేంద్రానికి చెందిన నూతన గంటి సంపత్ కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 4 లక్షల ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడే ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, నూతన గంటి కుమార్, రమేష్ బాబు ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి ఉప మండలంలో హిందూ సమ్మేళనం



**కేతేపల్లి,ఏప్రిల్ 19,మన సాక్షి:**

ఆర్ఎస్ఎస్ సంస్థ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో, కేతేపల్లి మండలంలోని చెరుకుపల్లి ఉప మండలంలో ఆదివారం హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సిద్ధశ్రమం రుద్రాక్ష మఠం పీఠాధిపతి శ్రీశైలం రాష్ట్రీయ సాధు పరివార్ అధ్యక్షులు శ్రీనివాస స్వామీజీ మహారాజ్ విచ్చేసి భారతదేశానికి ఆత్మ ప్రాణం హిందూ ధర్మం హిందూ సంస్కృతి అని హితబోధ చేశారు. మహిళా వక్త రాష్ట్రీయ సేవిక సమితి జిల్లా సంపర్క డాక్టర్ హేమలత, ప్రధాన వక్త, నల్గొండ విభాగ వ్యవస్థ ప్రముఖులు కమటం రమేష్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందువు హిందూ ధర్మాన్ని కాపాడాలని, ఆ దిశగా గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. భయ్య వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కట్కోజు పరిపూర్ణ చారి, కోశాధికారి నున్న శ్రీను, ఉపాధ్యక్షులు లింగాల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలలో సక్రమంగా ధాన్యం కొనుగోలు జరపాలి

**దామరచర్ల,ఏప్రిల్ 19,మన సాక్షి:**




తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల కోసం పలు సదుపాయాలను కల్పిస్తున్నాయని ఎలాంటి అవకతవకలు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం దామరచర్ల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు చేస్తున్న ఐకెపి, సొసైటీ కేంద్రాలను సీపీఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సందర్శించారు. అనంతరం రైతులను ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రం చుట్టూ ఉన్న ప్రధాన గ్రామాల్లోని కేంద్రాల ద్వారా రైతుల నుండి నేరుగా దళారుల ప్రమేయం లేకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే 500 రూపాయలు బోనస్ తో కలిపి రైతుల ఎకౌంట్లో జమ చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్లయితే సన్న రకం ధాన్యానికి సాధారణ ధర కంటే అదనంగా బోనస్ కల్పించాలన్నారు. రైతుల వద్ద నుండి కాంట వేస్తున్న మేస్త్రీలు డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఇది నిజమైతే దామరచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంత సీనియర్ సిపిఐ నాయకులు ధీరావత్ లింగా నాయక్ జమ్ముల కోటయ్య భాగం శేషయ్య రాంబాబు లక్ష్మయ్య పవన్ కల్యాణ్ రమేష్ నాయక్ సైదా నాయక్ సపవతు కిషన్ జాను నాయక్ తదితరులు ఉన్నారు.


# కారు ఢీకొని వ్యక్తి మృతి..!

**తుర్కపల్లి ,ఏప్రిల్ 19,మన సాక్షి:**



కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నాగారం కు చెందిన చీరాల పవన్ కుమార్ ( 39) తోపాటు తిలక్ కుమార్ లు జగదపూర్ కు వెళ్తున్న సమయంలో వాసాలమర్రి గ్రామ శివారు ప్రాంతంలో కారు ఆపి దిగుతున్న సమయంలో వెనక నుండి భువనగిరి నుండి జగదపూర్ కు వెళ్తున్న కొంపల్లి గణేష్ కారు ఢీకొట్టడంతో తిలక్ కుమార్ కు తీవ్ర గాయాలు కాగా, పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్ కి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తక్కుద్దీన్ తెలిపారు...





ఉత్కంఠపోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌దే గెలుపు
చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు
ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం

## రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జోరుకి బ్రేక్..

ఐపీఎల్ 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఢిల్లీ జట్టు విజయం సాధించింది. కేఎల్ రాహుల్ (57), స్టబ్స్ (60 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివరలో డేవిడ్ మిల్లర్ మెరుపులు మెరిపించాడు. రెండు సిక్సర్లు కొట్టి ఢిల్లీకి విజయాన్ని అందించాడు. ఈ సీజన్ లో బెంగళూరుకి ఇది రెండో పరాజయం. అటు ఢిల్లీకి మూడో విజయం. వరుసగా రెండు మ్యాచులు నెగ్గిన బెంగళూరు.. మూడో మ్యాచ్‌లో ఓడిపోయింది. బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ శుభారంభం అందించినప్పటికీ.. ఢిల్లీ బౌలర్లు మధ్య ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి స్కోర్ వేగాన్ని కట్టడి చేశారు. ఆర్సీబీ ఓపెనర్లు కోహ్లీ (19), సాల్ట్ (63) తొలి ఓవర్ నుంచే ధాటిగా ఆడారు. మొదటి ఓవర్లోనే 13 పరుగులు రాబట్టి ఇన్నింగ్స్ వేగంగా మొదలుపెట్టారు. అయితే లుంగీ ఎంగిడి వేసిన 6వ ఓవర్లో కోహ్లీ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా ఫిల్ సాల్ట్ నిలకడగా ఆడుతూ 38 బంతుల్లో 63 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) చేశాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో సాల్ట్ ఔట్ కావడంతో ఆర్సీబీ ఇన్నింగ్స్ స్లో అయ్యింది. ఇక మధ్య ఓవర్లలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ బెంగళూరు బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. రజత్ పాటిదార్ (8), దేవదత్ పడిక్కల్ (18) ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. అక్షర్ పటేల్ కీలకమైన సమయంలో టిమ్ డేవిడ్ (26) వికెట్ తీసి ఆర్సీబీని దెబ్బతీశాడు. చివరి 5 ఓవర్లలో ఆర్సీబీ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారని అనుకున్నా.. టీ నటరాజన్, లుంగీ ఎంగిడి అద్భుతమైన యార్కర్లతో ఆర్సీబీ బ్యాటర్లను కట్టడి చేశారు. 19వ ఓవర్లో కేవలం 2 పరుగులు మాత్రమే ఇచ్చి ఢిల్లీ పైచేయి సాధించింది. చివరి ఓవర్లో భువనేశ్వర్ కుమార్ క్రీజులోకి వచ్చి ఒకట్రెండు పరుగులు తీయడంతో బెంగళూరు స్కోరు 175కి చేరింది. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీయగా, ఎంగిడి, ముఖేష్ కుమార్ చెరో వికెట్ పడగొట్టారు. ఇక 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. వరుస విజయాలతో దూసుకుపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జైత్రయాత్రకి బ్రేక్ వేసింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో.. చివరికి ఢిల్లీనే విజయం వరించింది. 176 రన్స్ టార్గెట్‌ను ఢిల్లీ జట్టు 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేజ్ చేసింది.

మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) చరిత్ర సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే ఒకే వేదికగా 100 మ్యాచ్‌లు ఆడిన తొలి జట్టుగా నిలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఈ ఫీట్ సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీకి ఇది 100వ మ్యాచ్. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే జట్టు కూడా ఈ ఫీట్ సాధించలేదు. కోల్‌కతానైట్‌రైడర్స్, ముంబై ఇండియన్స్ తమ హోమ్ గ్రౌండ్స్ 90 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడి తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐపీఎల్ 2008లో ఇదే రోజు(ఏప్రిల్ 18న) చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ తొలి మ్యాచ్ ఆడింది. సరిగ్గా 18 ఏళ్ల తర్వాత ఇదే రోజు చిన్నస్వామి స్టేడియం వేదికగా 100వ మ్యాచ్‌ను పూర్తి చేసుకుంది. ఈ 100 మ్యాచ్‌ల్లో ఆర్సీబీ 49 గెలిచి 46 మ్యాచ్‌ల్లో ఓడింది. 4 మ్యాచ్‌ల్లో ఫలితాలు తేలలేదు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ 98 మ్యాచ్‌లు ఆడి 54 గెలిచింది. 42 మ్యాచ్‌ల్లో ఓడిన కేకేఆర్.. రెండింటిలో ఫలితాలు తేలలేదు. వాంఖడే స్టేడియం వేదికగా ముంబై 95 మ్యాచ్‌లు ఆడి 58 గెలిచింది. మరో 37 మ్యాచ్‌ల్లో ఓడింది. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా 89 మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ 39 గెలిచి 49 మ్యాచ్‌ల్లో ఓడింది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ 80 మ్యాచ్‌లు ఆడి 53 గెలిచింది.

ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 175 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీతో రాణించగా.. టీమ్ డేవిడ్(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 26) పర్వాలేదనిపించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.ఈ టోర్నీలో ఆర్సీబీ ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడి 4 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో నిలిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై శుభారంభం చేసిన ఆర్సీబీ

## జర్మనీ మోడల్ లిజ్లాజ్ వివరణ

జర్మనీ మోడల్ లిజ్లాజ్ ఒక్క రోజులో సోషల్? మీడియాలో పాపులరైంది. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఆమె పోస్టుకు లైక్ రావడంతో లిజ్లాజ్ పేరు ఒక్కసారిగా వైరల్? అయింది. ఆమె పోస్ట్?కు లైక్? కొట్టండంతో నెటిజన్లు కోహ్లీని ట్రోల్ చేస్తున్నారు. దీనిపై లిజ్లాజ్ స్పందిస్తూ కోహ్లీపై విమర్శలు రావడం తనకు బాధగా అనిపించిందని తెలిపింది.విరాట్? కోహ్లీ తన పోస్ట్?ని లైక్? చేసినందుకు చాలా సంతోషపడ్డానని లిజ్లాజ్? తెలిపింది. "విరాట్ కోహ్లీ నా ఫొటోని లైక్ చేసినప్పుడు ముందుగా నేనెంతో సంతోషించాను. ఆ తర్వాత ఆ పోస్టని ఆయన అన్‌లైక్ చేశారు. అనుకోకుండా నేను పాపులర్ అయినందుకు ఆనందమే కానీ, తర్వాత బాధగా అనిపించింది. ఈ ఒక్క లైక్ సోషల్ మీడియాలో ఇంత పెద్ద స్టోరీ అవుతుందని అనుకోలేదు. నా ఫోటోని కోహ్లీ లైక్? చేసినందకు ఇంతగా ట్రోల్ చేస్తారనుకోలేదు. ఆ లైక్ వెనక కోహ్లీకి ఏ దురుద్దేశం లేకపోయినా నెటిజన్లు తప్పుగా అర్థం చేసుకున్నారు. ఏదేమైనా నా ఫొటోని స్టార్ క్రికెటర్ లైక్ చేసినందుకు గర్వంగా అనిపించింది" అని లిజ్లాజ్ పేర్కొంది. ఈ జర్మనీ మోడల్ లిజ్లాజ్? ఐపీఎల్ మ్యాచ్‌లను తెగ ఇష్టపడుతుంది. అందులోనూ ఆర్సీబీకి వీరాభిమాని అని గతంలో చెప్పింది. తాజాగా లిజ్లాజ్ ఆర్సీబీ జెర్సీ ధరించి పాటపాడుతున్న ఓ వీడియోని ఇన్‌స్టాలో పోస్టు చేసింది. దీంతో నెటిజన్లు 'ఆర్సీబీ తదుపరి ఆడనున్న మ్యాచ్‌కి మీరు వస్తున్నారా?' అంటూ ఆ వీడియోకు నెటిజన్ కామెంట్ పెట్టారు. 'కచ్చితంగా ఒక రోజ వస్తాను' అని లిజ్లాజ్ ఆ కామెంట్?కు రిప్లై ఇచ్చింది.లిజ్లాజ్ జనవరి 30న తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలను షేర్ చేసింది. గోల్డెన్ అవర్ షాట్స్ అంటూ సూర్యాస్తమయం వేళ దిగిన ఆ ఫొటోలకు విరాట్ కోహ్లీ లైక్ కొట్టినట్లు నెటిజన్లు గుర్తించారు. ఈ వార్త బయటకు రాగానే అసలు ఈ లిజ్లాజ్ ఎవరు? అని గూగుల్ చేయడం మొదలుపెట్టారు. లిజ్లాజ్ జర్మనీకి చెందిన ఒక వ్లాగర్ ,సింగర్ అని తెలుసుకున్నారు. ఈమె ఎంఎస్సీ సైకాలజీ పూర్తి చేసింది. ఇన్?స్టాగ్రామ్?లో ఆమెకు సుమారు 4.27 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. విరాట్ కోహ్లీ లాంటి సెలబ్రిటీలు పొరపాటున స్క్రీన్ స్క్రోల్ చేస్తున్నప్పుడు లైక్ బటన్ ప్రెస్ అయ్యే అవకాశం ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి సెలబ్రిటీ కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల వారిని ఆయన ఫాలో అవుతుంటారని, అందులో భాగంగానే లైక్ కొట్టి ఉండొచ్చని అంటున్నారు. ఏది ఏమైనా, ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న వేళ కోహ్లీకి సంబంధించిన ఈ చిన్న విషయం కూడా పెద్ద సెన్సేషన్?గా మారింది.భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్ని ఇష్టపడే విదేశీయులు చాలామందే ఉన్నారు. తానూ ఈ జాబితాలో ఉన్నానంటోంది లిజ్లాజ్. ఆమెకు మన దేశమంటే ఎంతిష్టమంటే ఇప్పటికే ఇక్కడి కట్టూ-బొట్టును నేర్చుకుంది. సంస్కృతీ సంప్రదాయాల్ని ఒంటబట్టించుకుంది. ఆమె భారత పర్యటనకు వచ్చిన ప్రతిసారీ వారాలు, కొన్నిసార్లు నెలల తరబడి ఇక్కడే ఉండేందుకు ఆసక్తి చూపుతుంది. దిల్లీ, ముంబయి, బెంగళూరు, గోవా ఇలా ఇప్పటికే చాలా ప్రదేశాలను చుట్టేసింది. ఇక్కడి దేవాలయాలను దర్శించుకుంటుంది. పెళ్లిళ్లకూ హాజరవుతుంటుంది. చీర కట్టుకొని, బొట్టు పెట్టుకొని



## చరిత్ర సృష్టించిన టిమ్ డేవిడ్..

ఢిల్లీ క్యాపిటల్స్‌తో సొంత వేదిక బెంగళూరులో జరుగుతున్న ఐపీఎల్ లీగ్ మ్యాచులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బ్యాటర్లు రాణించారు. కఠినమైన పిచ్ కండీషన్‌లో ఆర్సీబీ బ్యాటర్లు 180 పరుగులు చేసి ప్రత్యర్థి జట్టుకు మోస్తరు టార్గెట్ ఇచ్చారు. చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు జట్టు గత 6 మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడలేదు. తాజా మ్యాచులో బెంగళూరు ఆటగాళ్ళు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కోలేకపోయారు. స్టార్ బ్యాటర్ టిమ్ డేవిడ్ కేవలం 26 పరుగులు చేశాడు. అయితే ఒక చారిత్రాత్మక రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు, ఫిల్ సాల్ట్ ఒక బలమైన అర్ధ సెంచరీ సాధించాడు, కానీ రన్ మేషిన్ విరాట్ కోహ్లీ ఫ్లాప్ అయ్యాడు.టిమ్ డేవిడ్ ఈ మ్యాచ్‌లో 17 బంతులు ఆడి 26 పరుగులు మాత్రమే చేశాడు. తన శ్రూా కెరీర్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. బంతుల పరంగా టిమ్ డేవిడ్ ఐపీఎల్ లో అత్యంత వేగంగా వెయ్యి పరుగులు చేసిన 2వ బ్యాటర్‌గా నిలిచాడు. డేవిడ్ 560 బంతుల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. ఆర్సీబీ బ్యాటర్ కంటే ముందు 545 బంతుల్లో వెయ్యి పరుగులు ఆండ్రీ రస్సెల్ ఉన్నాడు. ట్రావిస్ హెడ్ 575 బంతుల్లోనే వెయ్యి పరుగులు చేయగా.. ఫిల్ సాల్ట్ సైతం 575 బంతుల్లో, హెన్రిచ్ క్లాసెన్ 594 బంతుల్లో 1000 రన్స్ సాధించి టాప్ 5 లో నిలిచారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసం సృష్టించాడు. 38 బంతుల్లో 63 పరుగులతో అర్ధ సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్ కేవలం 19 పరుగులు, 18 పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా త్వరగా ఔటయ్యాడు. కెప్టెన్ పాటిదార్ కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఒకానొక స్టేజీలో బెంగళూరు 13 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 132 పరుగులతో ఉంది. భారీ స్కోరు ఖాయమని భావిస్తున్న సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు విజృంభించారు. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చివరి 7 ఓవర్లలో బెంగళూరు జట్టు కేవలం 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. అదే సమయంలో 4 వికెట్లు కూడా కోల్పోవడంతో బెంగళూరు జట్టు 200 పరుగులు మార్క్ దాటలేకపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు కెప్టెన్ అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, లుంగి ఎంగిడి తలో 2 వికెట్లు తీశారు. ముఖేష్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు.



## ధోనీ అభిమానులకు శుభవార్త

టీమిండియా మాజీ కెప్టెన్, సీఎస్కే దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ అభిమానులకు ఓ శుభవార్త అందింది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభం నుంచి గాయం కారణంగా మైదానానికి దూరంగా ఉన్న ఎంఎస్ ధోనీ.. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరగబోయే మ్యాచ్ కోసం జట్టు సభ్యులతో కలిసి హైదరాబాద్ చేరుకున్నాడు. సీఎస్కే తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ఎంఎస్ ధోనీ టీమ్ బస్సులో ప్రయాణిస్తున్న వీడియోను పోస్ట్ చేయడంతో ఈ రాత్రి మ్యాచ్‌లో 'తలా' బరిలోకి దిగుతాడా లేదా అనే ఉత్కంఠ నెలకొంది.చీలమండ గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఎంఎస్ ధోనీ కోలుకోవడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుందని గతంలో ఫ్రాంచైజీ పేర్కొంది. ప్రస్తుతం ఆ గడువు ముగియడం, జట్టుతో కలిసి ఆయన హైదరాబాద్‌కు ప్రయాణించడంతో అభిమానుల్లో ఆశలు చిగురించాయి. అయితే మైదానంలో ధోనీ ప్రాక్టీస్ సెషన్లను గమనిస్తే ఆయన ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది.తాజా సమాచారం ప్రకారం.. ఎంఎస్ ధోనీ నెట్స్‌లో కేవలం లైట్ ప్రాక్టీస్ మాత్రమే చేస్తున్నాడు. ధోనీ ఇంకా పూర్తి బలంతో బ్యాటింగ్ చేయడం లేదని.. కేవలం త్రో-డౌన్లను మాత్రమే ఎదుర్కొంటున్నాడని తెలుస్తోంది. అలాగే కీపింగ్ ప్రాక్టీస్ కూడా ఇంకా మొదలుపెట్టలేదని సమాచారం. గత మ్యాచ్‌లకు జట్టుతో ప్రయాణించని ధోనీ.. ఈ సారి హైదరాబాద్‌కు రావడం సానుకూల అంశమే అయినప్పటికీ.. ఆయన నేరుగా తుది జట్టులోకి వస్తాడా అన్నది సందిగ్ధంగానే ఉంది.ఐపీఎల్ చరిత్రలో 278 మ్యాచ్‌లు ఆడి 5,439 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్న ఎంఎస్ ధోనీ.. సీఎస్కేకు వెన్నెముక వంటి వాడు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్.. తమ సొంత మైదానంలో గెలవాలని పట్టుదలతో ఉంది. మరోవైపు వరుస విజయాల జోరు మీదున్న చెన్నై.. ధోనీ రాకతో మరింత ఉత్సాహంగా ఉంది. మరి 44 ఏళ్ల ఈ గ్రేట్ ఫినిషర్ ఉప్పల్ స్టేడియంలో మెరుపులు మెరిపిస్తారో లేదో మరికొద్ది గంటల్లో తేలిపోనుంది.



## అభిషేక్ శర్మ విశ్వరూపం..

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న 27 మ్యాచ్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ కేవలం 15 బంతుల్లోనే అద్భుతమైన అర్ధ శతకం సాధించి, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇందులో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు ఉన్నాయి. సొంతగడ్డపై హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లకు అభిషేక్ శర్మ చుక్కలు చూపించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఎడాపెడా బౌండరీలు, భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఏ బౌలర్ వేసినా బంతిని మైదానం వెలుపలికి పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలో కేవలం 15 బంతుల్లోనే తన అర్ధ శతకాన్ని పూర్తి చేసి అందరినీ విస్మయానికి గురిచేశాడు. అతని విధ్వంసకర ఇన్నింగ్స్ తో పవర్ ప్లే లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు భారీ స్కోరు దిశగా దూసుకెళ్లింది. బంతిని ఎదుర్కొన్న ప్రతిసారీ ఎంతో ఆత్మవిశ్వాసంతో కనిపించిన ఈ యువ ఎడమచేతి వాటం బ్యాటర్.. మైదానం నలుమూలలా అద్భుతమైన షాట్లు ఆడాడు.చెన్నై సూపర్ కింగ్స్ ఎంత పకడ్బందీ ప్రణాళికలతో బరిలోకి దిగినా, అభిషేక్ తుఫాను ముందు ఆ వ్యూహాలేవీ పనిచేయలేదు. స్పిన్నర్లు, పేసర్లు అనే తేడా లేకుండా అందరినీ దారుణంగా శిక్షించాడు. బంతి పడటమే ఆలస్యం అన్నట్లుగా కళ్లు చెదిరే కట్ షాట్లు, కవర్ డ్రైవ్ లు, భారీ సిక్సర్లతో మైదానాన్ని హోరెత్తించాడు. అతని బ్యాటింగ్ దాటికి ఫీల్డింగ్ ఎక్కడ పెట్టాలో అర్థం కాక చెన్నై నాయకత్వం తలపట్టుకుంది. ప్రతి బంతినీ బౌండరీ లైన్ దాటించాలనే కసితో ఆడిన అభిషేక్, క్రీడాభిమానులకు అసలు సిసలైన టీట్వంటీ వినోదాన్ని పంచాడు. ఒక దశలో ప్రత్యర్థి బౌలర్లు బంతిని వేయడానికి సైతం భయపడేలా అతని ఆధిపత్యం కొనసాగింది. 15 బంతుల్లోనే యాభై పరుగుల మార్కును అందుకోవడం ద్వారా ఐపీఎల్ లీగ్ చరిత్రలో అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాళ్ల సరసన అభిషేక్ సగర్వంగా నిలిచాడు. ఈ యువ ఆటగాడి అద్భుత ప్రదర్శనతో హైదరాబాద్ అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. గ్యాలరీల్లో కూర్చున్న ప్రేక్షకులు అతని ప్రతి షాట్‌ను ఉత్సాహంగా ఆస్వాదిస్తూ కేరింతలు కొట్టారు. ఒకవైపు పిచ్ బ్యాటింగ్‌కు పూర్తిగా సహకరిస్తున్నా, విపరీతమైన ఒత్తిడి ఉండే ఇలాంటి పెద్ద మ్యాచ్‌లో ఎలాంటి బెరుకూ లేకుండా ఇంతటి విధ్వంసం సృష్టించడం అతని అపారమైన ప్రతిభకు అద్దం పడుతోంది. రాబోయే మ్యాచ్‌లలో కూడా ఇదే ఫామ్ కొనసాగిస్తే సన్‌రైజర్స్ జట్టుకు టైటిల్ దక్కడం ఖాయమని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.





# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

**బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి**

**ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి**

**కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన**

**కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఏ పెంపు**

**13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు**

న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298–230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హార్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !



ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓ రకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించ ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమగ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్దంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలికి పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోక్‌సభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగ్గది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరిస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉంటారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణ్యాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోదీ సర్కారుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుపెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో

ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9 మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ది లేదు

**బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం**

**దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం**

**చిత్తుశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి**

**అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది**

**బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు**

**తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది**

**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**



న్యూఢిల్లీ: మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర

ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తెలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు.

ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

**కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్**

**ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు**



న్యూఢిల్లీ: కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరపున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

**బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం**



హైదరాబాద్: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గుహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

# తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి అల్పాహార విందు

**హాజరైన సిఎం రేవంత్ సహా పలువురు నేతలు**

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.





# అన్ని షేడ్స్‌లో నటించాల్సిందే: రాశి

ఒకప్పుడు హీరోయిన్‌గా మెరిసిన రాశి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సందడి చేస్తున్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన కొత్త సినిమా 'పాపం ప్రతాప్' మూవీ సక్సెస్ మీట్‌లో అడిగిన ప్రశ్నలకు రాశిసమాధానాలిచ్చారు. 'నిజం సినిమాలో మీరు నెగెటివ్ క్యారెక్టర్‌లో నటించారు. తర్వాత హీరోయిన్‌గా అవకాశాలు రాలేదు' అని ప్రస్తావించగా.. అది నెగెటివ్ అవుతుందని అనుకోలేదన్నారు. 'ఏ సినిమాలో ఎలాంటి పాత్ర కావాలన్నది నేను నిర్ణయించను. 'మిమ్మల్ని అనుకొనే ఈ సినిమాలోని పాత్ర రాశాను' అని పాపం ప్రతాప్ దర్శకుడు చెప్పారు. ఇలా ఎవరు చెప్పినా.. ఆయా పాత్రలు నచ్చితేనే నటిస్తా. అది పాజిటివ్ క్యారెక్టరా? నెగెటివ్ రోలా? అనేది పట్టించుకోను. ఏదైనా ఒకటే. ఓ నటిగా అన్నిరకాల షేడ్స్ ఉన్న రోల్స్ ప్లే చేయాలి. ఆ ఉద్దేశంతోనే 'నిజం'లో నటించా. కానీ, ఆ పాత్ర అంతగా నెగెటివ్ అవుతుందని అనుకోలేదు. ఇకపై ఏ రోల్ అయినా ప్రేక్షకులు అంగీకరించేవిధంగా ఉంటేనే చేస్తాను అని తెలిపారు. మహేశ్‌బాబు హీరోగా దర్శకుడు తేజ తెరకెక్కించిన చిత్రం 'నిజం'. ఇందులో గోపీచంద్ విలన్‌గా నటించారు. రాశి కూడా నెగెటివ్ ఛాయలున్న పాత్రలో కనిపించి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. కథానాయికగా రాణిస్తున్న సమయంలో ఇలాంటి రోల్ చేయడం ఆమె కెరీర్‌పై ప్రభావం చూపింది. 2003లో ఈ మూవీ రిలీజ్ అయింది. 'పాపం ప్రతాప్' విషయానికొస్తే.. తిరువీర్ హీరోగా ఎస్పీ దుర్గా నరేశ్ రూపొందించారు. శుక్రవారం విడుదలైన ఈ సినిమా ప్రేక్షకాదరణ పొందింది.

# శౌర్యువ్ దర్శకత్వంలో ....విజయ్ కొత్త ప్రాజెక్ట్


ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజంద్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు. రాహుల్ సాంకృత్యాన్ డైరెక్షన్‌లో 'రణబాలి'లో నటిస్తున్నారు విజయ్. ఇదొక పీరియాడికల్ యాక్షన్ మూవీ. రష్మిక హీరోయిన్. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది. మరోవైపు, రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్దన'లో విజయ్ నటిస్తున్నారు.



# వారణాసి కోసం పాట చిత్రీకరణ


కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిన్ నృత్యరీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: ఎంఎం కీరవాణి, కథ: కె విజయేంద్ర ప్రసాద్, ఎస్ఎస్ కంచి, మాటలు: దేవ కట్టా, ఛాయాగ్రహణం: పీఎస్ వినోద్.

# సల్మాన్‌లో వంశీ పైడిపల్లి మూవీ



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ శనివారం పట్టాలెక్కింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం రెగ్యులర్ షూటింగ్ నేటి నుంచి ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో 'లేడీ సూపర్ స్టార్' నయనతార కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి డైరెక్షన్‌లో నటించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పాన్-ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నెలనుంచే షూటింగ్ మొదలవుతుందని గతంలోనే ప్రకటించిన చిత్ర బృందం, ఈరోజు నుంచి కెమెరా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించింది. యాక్షన్ మరియు ఎమోషన్స్ కలయికగా రానున్న ఈ చిత్రం 2027 ప్రథమార్థంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.





# బాలయ్యతో కొరటాల శివ మూవీ

ప్రస్తుతం కొరటాల శివ ఫోకస్ అంతా 'దేవర' సీక్వెల్ పైనే ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఎన్టీఆర్ బిజీగా ఉండడంతో కుదరడం లేదు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయి 'దేవర-2' మొదలవ్వడానికి కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టేలా ఉంది. ఈ ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, కొరటాల ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇప్పటికే ఈ కథను బాలయ్యకు వినిపించడం, దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కూడా జరిగిపోయాయని సమాచారం. అయితే నందమూరి అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న ఏంటంటే.. దేవర 2 కంటే ముందే ఈ సినిమా ఉంటుందా అంటే అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. ఎన్టీఆర్ డేట్స్ దొరికే వరకు వేచి చూడకుండా, బాలయ్యతో ఒక సెన్సేషనల్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కొరటాల భావిస్తున్నారు. ఇది టాలీవుడ్ వరకు పరిమితమవుతుందా లేక పాన్ ఇండియా రేంజ్‌లో ఉంటుందా అనే క్లారిటీ రావాల్సి ఉంది. అయితే బాలయ్య క్రేజ్ ఇప్పుడు నేషనల్ లెవల్‌లో ఉంది కాబట్టి, ఇది భారీ లెవల్‌లోనే ఉండే అవకాశం ఉంది.బాలయ్య లైనప్ చూస్తుంటే ఫ్యాన్స్‌కు పూనకాలు రావడం ఖాయం. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో ఒక సినిమా పట్టాలెక్కనుంది. అలాగే వివేక్ ఆత్రేయ, క్రిష్ వంటి దర్శకులతో సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ గ్యాప్‌లో కొరటాల శివ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుంది..? ఒకవేళ ఈ సినిమా గనుక మొదలైతే, కొరటాల శివ దర్శకత్వంలో చేయబోయే దేవర-2 మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందా అనేది తెలియాల్సి ఉంది. బాలయ్య మార్క్ యాక్షన్.. కొరటాల మార్క్ సోషల్ మెసేజ్ కలిసి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయో చూడాలి. మరి ఎన్టీఆర్ కంటే ముందే కొరటాల బాలయ్య సినిమాను పూర్తి చేస్తారా..? ఈ సినిమా పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుంది..? అనే విషయాలు తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే. మన బాలయ్య ఊపు చూస్తుంటే ఏదైనా సాధ్యమే అనిపిస్తోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.